www.nagaranijam.com
PRGI/RNI NO : APTEL/2013/54450

# నగరనిజం

అక్షరనిజం నగరనిజం
తెలుగు దిన పత్రిక
www.nagaranijam.com

సంపుటి : 14 | సంచిక : 42 | ఉమ్మడి రంగారెడ్డి | సంపాదకులు : ఏలె. పురుషోత్తం | 5. మంగళవారం,మే 2026 | పేజీలు : 4+ | ₹ 3

Volume : 14 | Issue : 42 | Rangareddy | Editor : Yela Purushotham | 5,Tuesday,May,2026 | Pages : 4+ | Price : 3/-

Published From Rangareddy, Circulated by Hyderabad, Nalgonda, Khammam, Karimnagar, Warangal, Mahaboobnagar, Medak, Nizamabad, Adilabad

నగరనిజం
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు విలేకరులు కావలెను ఆసక్తి ఉన్నవారు ఈ క్రింది నెంబర్ ఫోన్‌కి చేయగలరు : ☎8247467562
Email Id : nagaranijam@gmail.com
Website : www.nagaranijam.com

NN TV TELANGANA నగర నిజం

## బెంగాల్,అస్సాంలో బిజెపి ఘన విజయంతో జీనుగురాల గ్రామంలో సంబరాలు



**పశ్చిమ బెంగాల్ లో బిజెపి భారీ విజయం చరితాత్మకమైనది**

**బిజెపి దేవరకద్ర మండలం ఉపాధ్యక్షుడు బాదం ప్రవీణ్**

దేవరకద్ర, మే 4,(నగర నిజం ప్రతినిధి)పశ్చిమ బెంగాల్, అస్సాం మరియు పుదుచ్చేరి అసెంబ్లీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ అద్భుత విజయం సాధించడంతో మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర మండలం జీనుగురాల గ్రామంలో బీజేపీ నాయకులు,కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తూ గ్రామంలో భారీ ఎత్తున సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా బిజెపి మండల ఉపాధ్యక్షుడు బాదం ప్రవీణ్ మాట్లాడుతూ ముఖ్యంగా పశ్చిమ బెంగాల్‌లో బిజెపి సాధించిన విజయం ఒక చారిత్రక ఘట్టమని ఉద్ఘాటించారు. బాణసంచా కాలుస్తూ స్వీట్లు పంచి సంబరాలు చేసుకున్న బిజెపి నాయకులు.మమతా బెనర్జీ అనుసరించిన విధానాలు దేశ భద్రతకు పెను ముప్పుగా మారాయని,ఆమె హిందువులను నిరంతరం తక్కువ చేస్తూ,వారి మనోభావాలను దెబ్బతీస్తూ భయభ్రాంతులకు గురిచేసేలా వ్యవహరించారని విమర్శించారు.సొంత దేశ ప్రజల ప్రయోజనాల కంటే అక్రమ బంగ్లాదేశ్ వలసదారులకే ఆమె ప్రభుత్వం పెద్దపీట వేసిందని,దేశాన్ని రక్షించే మన భద్రతా దళాలు తమ విధులను సక్రమంగా నిర్వహించకుండా నిరంతరం అడ్డంకులు సృష్టించారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.మమతా బెనర్జీ ఓటమి పట్ల ప్రజలు ఎంతో సంతోషంగా ఉన్నారని, ఆమె చేసిన తప్పులన్నింటినీ బిజెపి ప్రభుత్వం సరిదిద్ది,బెంగాల్‌ను మళ్ళీ ఉన్నత స్థానంలో నిలబెట్టి ఒక స్థిరమైన మరియు సురక్షితమైన పాలనను అందిస్తుందని బాదం ప్రవీణ్ ధీమా వ్యక్తం చేశారు.బెంగాల్ గడ్డపై బిజెపి ఎదుగుదల అసాధారణమైనదని,2011లో ఒక్క సీటు కూడా గెలవలేని స్థితి నుండి కేవలం 16 ఏళ్ల వ్యవధిలోనే అత్యున్నత స్థాయికి ఎదిగి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే స్థాయికి చేరుకోవడం గర్వకారణమని కొనియాడారు. ప్రజలకు సేవ చేసే ఈ గొప్ప అవకాశాన్ని అందించినందుకు కృతజ్ఞతలు తెలుపుతూ,అస్సాం మరియు పుదుచ్చేరి విజయాల పట్ల కూడా వారు సంతోషం వ్యక్తం చేశారు.ఈ విజయ మహోత్సవ కార్యక్రమంలో బాదం పవీణ్,వెంకటేశ్వర్ రెడ్డి,ఉపేంద్ర,రవి సాగర్, విజయ్,రాఘవేంద్ర యాదవ్,రవి రెడ్డి,సుదర్శన్ రెడ్డి, రాఘవేంద్ర గారిగంటి తదితరులు పాల్గొన్నారు.

## ఎస్.ఎస్.సి ఫలితాల్లో శ్రీ చైతన్య స్కూల్ దిల్‌సుఖ్‌నగర్ జోన్ విజయభేరి





దిల్‌సుఖ్‌నగర్, 4, మే (నగర నిజం) : తెలంగాణలో తాజాగా విడుదలైన పదవ తరగతి ఫలితాల్లో దిల్‌సుఖ్ నగర్ జోన్‌కు చెందిన శ్రీ చైతన్య స్కూల్స్ విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచారు. జోన్ ఏజీఎం ,యం. వెంకట్ రెడ్డి ఫలితాలను ప్రకటించి విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... విద్యార్థులు క్రమశిక్షణ, కఠిన శ్రమ, ఉపాధ్యాయుల మార్గదర్శకత్వంతో ఈ ఫలితాలు సాధించారని తెలిపారు. భవిష్యత్తులో ఇంకా మెరుగైన ఫలితాలు సాధించేందుకు విద్యార్థులు లక్ష్యంతో ముందుకు సాగాలని సూచించారు.దిల్‌సుఖ్‌నగర్ జోన్‌లో 597/600 టాప్ మార్కులు సాధించిన విద్యార్థిని ప్రశంసించారు. జోన్‌కుచెందిన విజయానంద్ 594/600 మార్కులు సాధించగా, ముసారాంబాగ్ శాఖకు చెందిన రోనిత్ రెడ్డి 592/600 మార్కులు సాధించారు.జోన్ మొత్తంలో 79 మంది విద్యార్థులు 580 పైగా మార్కులు, 135 మంది విద్యార్థులు 570 పైగా మార్కులు, 50 మంది విద్యార్థులు 550 పైగా మార్కులు సాధించినట్లు తెలిపారు. మొత్తం జోన్ సగటు మార్కులు 520గా నమోదయ్యాయి. ఉత్తీర్ణత శాతం 99.7%గా నమోదైనట్లు వెల్లడించారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులు, తల్లిదండ్రులు, బోధన సిబ్బందిని అభినందిస్తూ సభ నిర్వహించారు. విద్యార్థులను పుష్పగుచ్ఛాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో దిల్‌సుఖ్‌నగర్ జోన్ ఆర్.ఐ రవీందర్ రెడ్డి, ఎగ్జిక్యూటివ్ అకాడమిక్ కోఆర్డినేటర్ పుల్లారావు, జోనల్ అకాడమీ కోఆర్డినేటర్లు రఘువంశి, జితేందర్, రవికుమార్, రాజేంద్రప్రసాద్, జోన్ ప్రిన్సిపాల్స్, అకాడమిక్ డీన్స్ , ఓరియంటేషన్ ఇన్‌చార్జీలు, ఏ.ఓలు, విద్యార్థిని విద్యార్థులు, సిబ్బంది, తల్లిదండ్రులు, అభినందన సభలో ఉత్సాహంగా పాల్గొన్నారు.







## రసాయన శాస్త్రంలో రమేష్ గౌరకు పీహెచ్.డీ



నగర నిజం సంగారెడ్డి జిల్లా మే 04 హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ సైన్స్, రసాయన శాస్త్ర విభాగం పరిశోధక విద్యార్థి రమేష్ గౌర డాక్టరేట్ కు అర్హత సాధించారు. 'మెథిమజోల్, లెవోడోపా, మిటాపివాట్ సల్ఫేట్, వారెనిక్లిన్ టార్ట్రేట్ అనే క్రియాశీల ఔషధ పదార్థాల వినూత్న సంశ్లేషణ పద్ధతుల అభివృద్ధి'పై ఆయన అధ్యయనం చేసి, సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు.ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ రసాయన శాస్త్ర విభాగం ప్రొఫెసర్ ఎం.ఎస్.సురేంద్ర బాబు సోమవారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు.డాక్టర్ రమేష్ చేసిన డాక్టరల్ పరిశోధన, కీలకమైన ఫార్మాస్యూటికల్ సమ్మేళనాల కోసం సమర్థవంతమైన, సురక్షితమైన, ఆర్థికంగా లాభదాయకమైన సంశ్లేషణ మార్గాలను రూపొందించడంపై దృష్టి సారించినట్టు తెలిపారు. డాక్టర్ రమేష్ నాలుగు ముఖ్యమైన క్రియాశీల ఔషధ పదార్థాల (ఏపీఐల) కోసం నూతన, విస్తరించదగిన ప్రక్రియలను అభివృద్ధి చేసి, తద్వారా దిగుబడి, మలినాల నియంత్రణ, ప్రక్రియ భద్రత, పారిశ్రామిక సాధ్యతను గణనీయంగా మెరుగుపరిచినట్టు వివరించారు. ముఖ్యంగా, ఆయన చేసిన కృషిలో మెథమజోల్ కోసం క్వాలిటీ బై డిజైన్ (క్యూబీడీ) ఆధారిత పటిష్టమైన ప్రక్రియ, లెనోడోపా కోసం సరళీకృత రెండు దశల సంశ్లేషణ, మిటాపివాట్ సల్ఫేట్ కోసం ఆప్టిమైజ్ చేసిన బహుళ దశల మార్గం, అధిక స్వచ్ఛత, నియంత్రణ సమ్మతిని నిర్ధారించే వేరెనిక్లిన్ టార్ట్రేట్ కోసం నైట్రోసమైన్ రహిత మార్గం ఉన్నాయని రుజువు చేశాడన్నారు.అధునాతన విశ్లేషణాత్మక లక్షణాల మద్దతుతో ఆయన చేసిన పరిశోధన, ఔషధ తయారీకి ఆచరణాత్మక, పరిశ్రమకు సంబంధించిన పరిష్కారాలను అందిస్తూ, ప్రాసెస్ కెమిస్ట్రీ రంగంలో విలువైన పురోగతికి దోహదపడుతుందని తెలిపారు.డాక్టర్ రమేష్ సిద్ధాంత వ్యాసం పీహెచ్.డీ. పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.రెజా, రసాయన శాస్త్ర విభాగాధిపతి డాక్టర గౌసియా బేగం, పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు అభినందనలు తెలియజేసినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## విజయ్ విజయంతో ఓయూలో విద్యార్థుల సంబరాలు



ఉస్మానియా యూనివర్సిటీ మే 4 (నగరనిజం ప్రతినిధి ఎర్రం నాగేంద్రం) తమిళనాడు ఎన్నికల్లో అంబేద్కర్, పెరియార్ లాంటి మహానీయుల సిద్ధాంత స్ఫూర్తితో ఎన్నికల్లో ఒంటరిగా నిలిచి విజయం సాధించి యువతకు ఆదర్శంగా నిలిచిన సినీ నటుడు దళపతి విజయ్ విజయాన్ని ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి నాయకులు స్వీట్లు పంచుకొని ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు బోరెల్లి సురేష్ఎస్ టి ఎస్ ఏ రాష్ట్ర అధ్యక్షులు డా.తాళ్ళ అజయ్ ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు నంద్రు నర్సింహా, ఓయు జేఏసీ నేత డా. యుగంధర్,ప్రశాంత్, బి ఎస్ ఎఫ్, ఓయూ అధ్యక్షులు శ్రీశైలం, మనోజ్, బి ఎస్ ఎఫ్ ఓయూ ఇన్చార్జి ఆరెకంటి శ్రీకాంత్,అన్సర్,శివాజీ, శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## దేశ రక్షణ కోసం బీజేపీని గెలిపించిన పశ్చిమ బెంగాల్ ప్రజలు



చౌటుప్పల్ 4 మే (నగర నిజం) :భారతీయ జనతా పార్టీ చౌటుప్పల మున్సిపల్, రూరల్ శాఖ ఆధ్వర్యంలో పశ్చిమబెంగాల్, అస్సాం, పుదుచ్చేరి రాష్ట్రాలలో భారతీయ జనతా పార్టీ జెండా రెపరెపలాడినందుకు గాను చౌటుప్పల్ మున్సిపల్ బస్టాండ్ ఆవరణలో బాణా సంచా కాల్చి మిఠాయిలు పంచి బిజెపి శ్రేణులు సంబరాలు చేసుకోవడం జరిగింది. పశ్చిమబెంగాల్లో బిజెపి అధికారంలోకి రావడం దేశానికి ఎంతో అవసరం అదేవిధంగా 2028 ఎలక్షన్లలో తెలంగాణలో బిజెపి జెండా ఎగురవేసే విధంగా ప్రతి ఒక్క కార్యకర్త కంకణ బద్ధులై పని చేయాలని బిజెపి శ్రేణులు కోరడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో నల్గొండ జిల్లా బిజెపి అధ్యక్షులు డాక్టర్ నాగం వర్షిత్ రెడ్డి, మున్సిపల్ అధ్యక్షులు కడారి కల్పన యాదవ్,రూరల్ అధ్యక్షులు కైరం కొండ అశోక్ ,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దూడల భిక్షం గౌడ్, రమణగోని శంకరయ్య, గుజ్జుల సురేందర్ రెడ్డి,ముత్యాల భూపాల్ రెడ్డి,చినుకుని మల్లేశం, కంచర్ల గోవర్ధన్ రెడ్డి,పాలకూరల జంగయ్య, రెడ్డిబావి సర్పంచ్ నందగిరి వెంకటేశం, కాట్రేవ్ సర్పంచ్ బోయ మహేంద్ర మనీ, కౌన్సిలర్లు పోలపల్లి లక్ష్మీ ముత్తయ్య,బుడ్డ సురేష్, ఉడుగు వెంకటేశం, బత్తుల జంగయ్య గౌడ్,ఉడుగు యాదయ్య గౌడ్, దాసోజు బిక్షమాచారి, గోషిక నీరజ, దిండు భాస్కర్, రాధారపు సత్తయ్య,కడారి ఐలయ్య,పబ్బతి శేఖర్, అమృతం దశరథ, కాసుల వెంకటేశం గౌడ్, వరగంటి భాను ప్రకాష్,కానుగు కొండల్, కాసోజు గోపి,బాలరత్నం తదితరులు పాల్గొన్నారు.



# టిప్పు సుల్తాన్ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు



మహేశ్వరం మే 04, (నగరనిజం) : స్వాతంత్ర సమరయోధుడు టిప్పు సుల్తాన్ వర్ధంతి సందర్భంగా స్థానిక మైనారిటీ సంఘం అధ్యక్షుడు ఎంఏ ఫరీద్ ఆధ్వర్యంలో నివాళులర్పించారు ఈ సందర్భంగా మైనారిటీ అధ్యక్షుడు ఎంఏ ఫరీద్ మాట్లాడుతూ టిప్పు సుల్తాన్ దేశ స్వాతంత్ర్యం కోసం బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా ధైర్యంగా పోరాడిన గొప్ప యోధుడని కొనియాడారు. టిప్పు సుల్తాన్ తన రాజ్యాన్ని రక్షించుకునే క్రమంలో బ్రిటిష్ ఈస్ట్ ఇండియా కంపెనీకి ఎదురొడ్డి చివరి వరకు పోరాడి 1799 మే 4న వీరమరణం పొందినట్లు ఆయన గుర్తు చేశారు . దేశభక్తి, త్యాగం, ధైర్యం వంటి విలువలను యువత ఆచరణలో పెట్టాలని సూచించారు. ఇలాంటి మహానుభావుల త్యాగాలను స్మరించుకోవడం ద్వారా సమాజంలో ఐక్యత పెరుగుతుందని, దేశాభివృద్ధికి అందరూ కృషి చేయాలని ఫరీద్ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వార్డ్ మెంబర్ షేక్ అజం టిఆర్ఎస్ సీనియర్ నాయకులు సయ్యద్ అలీ సలీం ఖాన్ మోసిన్ ఖాన్ జామా మసీదు ఇమామ్ సయ్యద్ అహమ్మద్ అలీ షేక్ చోటే షేక్ హాజీ బాబా షేక్ అస్లాం తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇల్లు ప్రారంభించిన మార్కెట్ కమిటీ చైర్మెన్ ఉబ్బు వెంకటయ్య

ద



చౌటుప్పల్ 4 మే (నగర నిజం) :చౌటుప్పల్ మున్సిపల్ పరిధి రెండవ వార్డు లో ఇందిరమ్మ ఇల్లు పూర్తి చేసుకున్న సుర్వి నవనీత పిలుపుమేరకు చౌటుప్పల్ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, ఒకటో వార్డు కౌన్సిలర్ కొసనం రాకేష్ రెడ్డి, చౌటుప్పల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుర్వి నరసింహ గౌడ్,మార్కెట్ కమిటీ డైరెక్టర్పబ్బు శ్రీకాంత్ గౌడ్ ల సమక్షంలో గృహప్రవేశం చేసి ఇందిరమ్మ ఇల్లు ప్రారంభించడం జరిగినది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సరిపల్లి మారయ్య, నల్ల గణేష్, గ్రామ శాఖ ప్రధాన కార్యదర్శి మట్టపల్లి శ్రీశైలం, మారుపాక ప్రభాకర్ గౌడ్,సుర్వి నరేష్ గౌడ్, బొంగు గణేష్, దొనకొండ పాపయ్య, బొంగు లక్ష్మయ్య, ముద్దం రాజేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# హయత్‌నగర్‌లో ఘనంగా హిందూ సమ్మేళనం

**“గడప లోపలే కులం - గడప దాటితే హిందువులం” నినాదంతో ఐక్యత పిలుపు**





ఎల్బీనగర్, మే 4 (నగర నిజం): రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ వంద సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా హయత్‌నగర్ పాత శివాలయం గ్రౌండ్‌లో ఆదివారం సాయంత్రం ‘హిందూ సమ్మేళనం’ అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం హిందూ సమ్మేళన నిర్వహణ సమితి అధ్యక్షుడు నక్క దర్శన్ గౌడ్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సమ్మేళనానికి వెంకటగిరి మంగళ శక్తిపీఠం అష్ట తీర్థానంద స్వామీజీ, డాక్టర్ ప్రేమలత, డాక్టర్ రామ్ సింగ్, తాజా మాజీ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి, నక్క రంజిత్ గౌడ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, హిందూ ధర్మ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. సనాతన ధర్మం విశ్వకళ్యాణాన్ని ఆకాంక్షిస్తుందని, ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాల స్ఫూర్తితో గల్లీ నుంచి ఢిల్లీ వరకు హిందూ సమాజం మేల్కొనాలని పిలుపునిచ్చారు. “గడప లోపలే కులం -- గడప దాటితే హిందువులం” అనే నినాదంతో కుల, మత, ప్రాంతీయ భేదాలను పక్కనబెట్టి అందరూ ఒకే కుటుంబంగా, ఒకే మాతృమూర్తి సంతానంగా సంఘటితంగా ముందుకు సాగాలని ఉద్బోధించారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ ముదిరాజ్, పులసాని జీవన్ రెడ్డి, చెన్నమోని కృష్ణతో పాటు హిందూ బంధువులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## మనోహరాబాద్‌లో అక్రమ లేఔట్లపై ఆరోపణలు

# తహసిల్దార్‌పై చర్యలు తీసుకోవాలని ప్రజావాణిలో ఫిర్యాదు

**హెచ్ఎండిఏ అనుమతులు లేకుండా రిజిస్ట్రేషన్లు జరుగుతున్నాయని ఆరోపణ**

**మంత్రి దృష్టికి తీసుకెళ్తామని గ్రామ ప్రజాప్రతినిధుల హెచ్చరిక**



దమెదక్ బ్యూరో : నగర నిజం :మెదక్ జిల్లా మనోహరాబాద్ మండల కేంద్రంలో సర్వే నంబర్ 725లో ఉన్న భూములను హెచ్ఎండిఏ, టిడిపిసి, గ్రామపంచాయతీ అనుమతులు లేకుండా అక్రమంగా లేఔట్లుగా మార్చి గుంటల మాదిరిగా రిజిస్ట్రేషన్లు చేస్తున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఈ అంశంపై పలుమార్లు తహసిల్దార్‌కు ఫిర్యాదు చేసినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో, అక్రమ వెంచర్ దారులతో కలిసి పనిచేస్తున్నారని ఆరోపిస్తూ ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ ప్రతిమ సింహాకు మనోహరాబాద్ గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు ర్యాకల నిర్మల, ఐదో వార్డు సభ్యులు శ్రీశైలం యాదవ్ ఫిర్యాదు చేశారు. హెచ్ఎండిఏ అనుమతి లేకపోయినా వెంచర్ దారులకు సహకరిస్తున్న తహసిల్దార్‌పై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని, త్వరలోనే ఈ విషయాన్ని మంత్రివరకు తీసుకెళ్తామని వారు మీడియాకు తెలిపారు. అలాగే మనోహరాబాద్ మండలంలోని కాలాకల్, కొండాపూర్ తదితర గ్రామాల్లో కూడా హెచ్ఎండిఏ అనుమతి లేకుండా వెంచర్లు కొనసాగుతున్నాయని, వాటిపై తక్షణమే విచారణ జరిపి శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని గ్రామపంచాయతీ సభ్యులు గ్రామస్తులు డిమాండ్ చేశారు.

# కోరుట్ల నూతన సీఐ లక్ష్మీనారాయణకు సన్మానం





కోరుట్ల మే 04 (నగర నిజం) జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణానికి నూతన సీఐ గా బాధ్యతలు స్వీకరించిన లక్ష్మీనారాయణ ను పైడిమడుగు గ్రామానికి చెందిన వార్డ్ మెంబర్ ఆకువత్తిని నిరంజన్ మరియు గ్రామ సర్పంచ్ బడుగు భూమేశ్వర్ లు మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పైడిమడుగు గ్రామ వార్డు మెంబర్ ఆకువత్తిని నిరంజన్ మరియు సర్పంచ్ బడుగు భూమేశ్వర్, మర్రిపల్లి చంద్రశేఖర్, మారంపల్లి భీమ్ రాజ్, గాజర్ల సత్యం గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## రైతుల సంక్షేమమే ధ్యేయంగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తుంది

**మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఎమ్మెల్యే బియ్యని మనోహర్ రెడ్డి**







నగరనిజం తాండూర్ ప్రతినిధి మే 4 :వికారాబాద్ జిల్లా తాండూరుపట్టణంలోని ఎస్వీఆర్ గార్డెన్స్ లో ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక (99 రోజుల ప్రణాళిక) “రైతు వారోత్సవాల” కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో కలిసి పాల్గొన్న తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి కలిసి సేంద్రీయ ఉత్పత్తుల (టీజీ ఆర్గానిక్ ) యాప్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ..మీ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ఈ ప్రాంత రైతుల పట్ల, ప్రజల పట్ల, ఈ ప్రాంతం కోసం అహర్నిశలు కష్టపడుతున్నాడు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,మీ ఎమ్మెల్యే ఏది చెప్పినా కాదనడు. ఈ జిల్లాలో ఫాం ఆయిల్ తోటలు ఎక్కువగా పెట్టండి. ఫాం ఆయిల్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేస్తాం. అధిక దిగుబడి కోసం ఫర్టిలైజర్ ఎక్కువ వాడుతున్నారు. మనందరం భూములను, పర్యావరణాన్ని, మన ఆరోగ్యాలను కాపాడుకోవాకంటే ప్రకృతి వ్యవసాయం (నేచరల్ ఫార్మింగ్ ) చేయాలి. ప్రాణహిత చేవెళ్ల, పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టులను త్వరితగతిన నిర్మించి రైతుల పొలాలకు నీరందిస్తాం. ఆర్థిక ఇబ్బంది ఉన్నా రైతులకు రుణమాఫీ చేశాం. మొక్కజొన్నలు కొనుగోలు చేస్తున్నాం. వరికి 500 బోనస్ ఇచ్చి రైతుల పంటలను కొంటున్నాం. రైతుల బాగు కోసం శక్తికి మించి కొనుగోలు చేస్తున్నాం. కేంద్ర ప్రభుత్వం పంట కొనుగోలు చేయక, యూరియా ఇవ్వక రైతులను ఇబ్బంది పెడుతుంది. ఇన్ని మంచి కార్యక్రమాలు చేస్తున్నా.. రెండు పార్టీలు ( బిఆర్ఎస్, బీజేపీ ) మా ప్రభుత్వంపై ఏడుస్తున్నాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీఎంఆర్ మాట్లాడుతూ...రైతుల పక్షాన, మా ప్రాంత ప్రజల పక్షాన మీకు స్వాగతం సుస్వాగతం. రైతు వారోత్సవాలు మా తాండూరులో ఏర్పాటు చేయడం, టీజీ ఆర్గానిక్ అప్ ను ప్రారంభించడం సంతోషకర విషయమని అన్నారు.

రైతులంతా అధికారులు, సైంటిస్టులు ఇచ్చే సలహాలు, సూచనలు పాటించాలి. పంట మార్పిడి తప్పకుండా చేస్తూ, మార్కెట్ లో రేట్లు ఉండే వాణిజ్య పంటలు, కూరగాయలు, పండ్ల పంటలు వేయాలి. మన ప్రాంతంలో ఎక్కువగా ఫాం ఆయిల్ తోటలు పెట్టాలి. తాండూరులో ‘కంది బోర్డు’ ఏర్పాటు చేయాలి. తాండూరు మార్కెట్ యార్డుకు మంచి పేరుంది. యార్డు నిర్మాణానికి మంత్రి గారు ఒకే అన్నారు, టెండర్ ప్రక్రియలో ఉంది. సీఎం రేవంత్ రెడ్డి , మంత్రుల సహకారంతో తాండూరు అభివృద్ధి చేస్తా. గత ప్రభుత్వం 10 సంవత్సరాలు వ్యవసాయాన్ని మర్చిపోయింది. గత పాలకులు ఇక్కడి ప్రజలు ఓట్లేస్తే గెలిచి, హైదరాబాద్ లో వ్యాపారం చేసుకున్నారు. కోట్పల్లి ప్రాజెక్ట్ కు 100 కోట్లు మంజూరు చేయించాం. 10వేల ఎకరాలకు, 14 గ్రామాలకు సాగునీరందిస్తాం. అనంతరం జుంటుపల్లి దగ్గరలో గల డీసీసీబీ మాజీ వైస్ చైర్మన్ రవి గౌడ్ ఫాం ఆయిల్ తోటను పరిశీలించిన మంత్రి , ఎమ్మెల్యేలు, అధికారులు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సురేందర్ మోహన్, చేవెళ్ల ఎమ్మెల్యే యాదయ్య , కార్పొరేషన్ చైర్ పర్సన్ సుజాత, జిల్లా కలెక్టర్ దీపక్ తివారి, డీసీసీ అధ్యక్షుడు ధారసింగ్, మున్సిపల్ చైర్ పర్సన్ నీరజ బాల్ రెడ్డి, ఏఎంసి చైర్మన్ లు పట్లోళ్ళ నర్సింలు, అంజయ్య , మాధవ్ రెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ శంకర్ రెడ్డి, లక్ష్మారెడ్డి , జిల్లా వ్యవసాయ శాఖ అధికారులు, రైతులు, నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.



## పలు రాష్ట్రంలో బిజెపి విజయం మల్లాపూర్‌లో సంబరాలు



మల్లాపూర్ మే 04 (నగర నిజం) పశ్చిమ బెంగాల్, అస్సాం, పుదుచ్చేరి రాష్ట్రాల్లో జరిగిన ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ విజయం సాధించడంతో మల్లాపూర్‌లో బీజేపీ శ్రేణులు హర్షం వ్యక్తం చేశారు. మండల బీజేపీ అధ్యక్షుడు గోపిడి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక భరతమాత కూడలి వద్ద సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు ప్రజల నుంచి మంచి ఆదరణ లభిస్తోందని తెలిపారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం అభివృద్ధి దిశగా వేగంగా పయనిస్తున్నదని పేర్కొన్నారు. తెలంగాణలో కూడా బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమని, రాష్ట్రంలో మార్పు కోసం ప్రజలు ఎదురుచూస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు లవంగ శివ, పట్టణ అధ్యక్షులు ముష్కరి రాజ్ కుమార్, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# డిజిపి ర్యాంక్ పదోన్నతి పొందిన మహేష్ భగవత్ ఐపీఎస్‌కు ఆర్థిక శుభాకాంక్షలు తెలిపిన చేవెళ్ల :ఎసిపి,బి. కిషన్



తెలంగాణ హైదరాబాద్: నగర నిజం ఏప్రిల్ 4 ఇటీవల డీజీపీ ర్యాంక్ పదోన్నతి పొందిన అధికారి మహేష్ భగవత్ (ఐపీఎస్) ని వారి సోమవారం నాడు కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించి పుష్పా గుచ్చాం అందచేసి శు భాకాంక్షలు తెలిపారు. అదే విధంగా ఐపీఎస్ అధికారుల బదిలీలలో భాగంగా మల్టి జోన్-II ఇన్ స్పెక్టర్ జనరల్ అఫ్ పోలీస్ (ఐ జి పి)గా బాధ్యతలు స్వీకరించిన షానావాజ్ ఖాసీం ఐపీఎస్ ని వారి కార్యాలయం లో కలిసి పుష్పం సన్మానించిన శు భాకాంక్షలు తెలియజేసిన చేవెళ్ల ఎ సి పి బి.కిషన్ వారితోపాటు సిబ్బంది తదితరులు ఉన్నారు.



# దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి జన్మదిన రోజున రికార్డు స్థాయిలో యువశక్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం



వనపర్తి జిల్లా: నగర నిజం మే 4 దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి సోమవారం నాడు జన్మదిన సందర్భంగా కొత్తకోట మున్సిపాలిటీలో నిర్వహించిన జన్మదిన వేడుకలో మెగా రక్తదాన శిబిరం విజయవంతమైందని యువశక్తి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కాగితాల మధు తెలిపారు.రక్తదాన శిబిరాని ఎమ్మెల్యే ప్రారంభించారు. నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు,అభిమానులు, యువకులు, పెద్ద మొత్తంలో రక్తదానం చేశారు. ఫౌండేషన్ అధ్యక్షులు కాగితాల మధు మాట్లాడుతూ రక్తదానం -ప్రాణదానం. ఒకరు రక్తదానం చేయడం ద్వారా ముగ్గురు ప్రాణాల్ని కాపాడవచ్చని తెలిపారు.ఎమ్మెల్యే పుట్టినరోజు సందర్భంగా పెద్ద మొత్తంలో యువకులు వచ్చి రక్తదాన శిబిరాని విజయవంతం చేశారు. మొత్తం 300 పైగా బ్లడ్ యూనిట్స్ వచ్చాయని తెలిపారు.ఎండాకాలం బ్లడ్ నిల్వలు చాలా తక్కువ. అలాంటి సందర్బంలో ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి జన్మదిన సందర్భంగా వచ్చిన బ్లడ్ యూనిట్స్ అత్యవసర సమయంలో ఉన్న సాటి మనుషులకు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి , కాంగ్రెస్ సీనియర్ నాయకులు, యువకులు, అభిమానులు పాల్గొన్నారు

# మాజీ శాసనసభ్యులు జీవన్ రెడ్డిని ఆత్మీయంగా కలిసిన జాలిగం రాకేష్



కుత్బుల్లాపూర్, మే 4 (నగర నిజం ప్రతినిధి):స్థానిక ప్రముఖ నాయకుడు జాలిగం రాకేష్ ఒక వివాహ వేడుకలో మాజీ శాసనసభ్యులు జీవన్ రెడ్డిను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఇద్దరూ ఆత్మీయంగా పలకరించుకుని పరస్పరం శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. కార్యక్రమం జరుగుతున్న వేళ వారిద్దరి భేటీ అక్కడి వాతావరణాన్ని మరింత ఉత్సాహభరితంగా మార్చింది.ఈ సందర్భంగా జాలిగం రాకేష్ మాట్లాడుతూ, ప్రజలకు సేవ చేయడమే తమ లక్ష్యమని, స్థానిక సమస్యల పరిష్కారంలో ముందుండి పనిచేస్తామని తెలిపారు. మరోవైపు మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి కూడా ప్రజల సంక్షేమం కోసం ప్రతి నాయకుడు బాధ్యతతో పనిచేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. అభివృద్ధి కార్యక్రమాలు వేగవంతం కావాలంటే ప్రజలతో నిరంతర సంబంధం అవసరమని ఆయన అభిప్రాయపడ్డారు.వివాహ వేడుకలో భాగంగా రాకేష్, జీవన్ రెడ్డికి పూల బొకే అందజేసి సత్కరించగా, ఆయన కూడా రాకేష్‌కు ఆశీస్సులు అందించారు. ఈ భేటీ స్నేహపూర్వక వాతావరణంలో కొనసాగి, కొంతసేపు రాజకీయ పరిస్థితులు, స్థానిక అభివృద్ధి అంశాలపై చర్చ జరిగినట్లు తెలిసింది.ఈ కార్యక్రమానికి హాజరైన పలువురు నాయకులు, కార్యకర్తలు కూడా ఈ ఇద్దరు నాయకులతో కలుసుకుని అభివాదం చేశారు. ప్రజల సమస్యలను సమగ్రంగా పరిష్కరించేందుకు కలిసి పనిచేయాలనే సంకల్పాన్ని వారు వ్యక్తం చేశారు. ఈ భేటీ స్థానిక రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.

# ఢిల్లీలో జరిగిన నేషనల్ డాన్స్ ఫెస్టివల్‌లో పాన్‌గల్‌కు చెందిన మాన్వితకు 'నాట్య వసుంధరి' అవార్డు



వనపర్తి జిల్లా: నగర నిజం మే 4 ఆదివారం నాడు న్యూఢిల్లీలో జరిగిన ప్రముఖ తెలుగు సినీ దర్శక, నిర్మాత పి. సత్యారెడ్డి చేతుల మీదుగా ప్రదానం న్యూఢిల్లీలో ప్రతిష్టాత్మక 'నేషనల్ డాన్స్ ఫెస్టివల్' కార్యక్రమంలో కూచిపూడి నృత్య కళాకారిణి పాన్‌గల్ మాన్వితకు 'నాట్య వసుంధరి' అవార్డు లభించింది. ఈ అవార్డును ప్రముఖ తెలుగు సినీ దర్శక, నిర్మాత శ్రీ పి. సత్యారెడ్డి చేతుల మీదుగా మాన్విత అందుకున్నారు. పాన్‌గల్ మండల కేంద్రానికి చెందిన రాజేశ్వరి హనుమంతు దంపతులకు కుమార్తె అయిన మాన్విత, కూచిపూడి నృత్యంలో చూపిస్తున్న అసాధారణ ప్రతిభ, అంకితభావాన్ని గుర్తిస్తూ నిర్వాహకులు ఈ అవార్డుకు ఎంపిక చేశారు. ప్రస్తుతం వనపర్తిలో బ్లాసొమ్ ప్లే వే ప్రవేట్ స్కూల్లో ఆరో తరగతి చదువుతోంది. సందర్భంగా పి. సత్యారెడ్డి మాట్లాడుతూ "తెలుగు వారి సంప్రదాయ కళారూపమైన కూచిపూడిని జాతీయ స్థాయిలో ఇలా చాటి చెప్పడం గర్వకారణం. మాన్విత లాంటి యువ కళాకారులు మన సంస్కృతికి నిజమైన వారసులు అని కొనియాడారు. అవార్డు అందుకున్న అనంతరం మాన్విత మాట్లాడుతూ "నా గురువుల ఆశీస్సులు, తల్లిదండ్రుల ప్రోత్సాహంతో ఈ స్థాయికి చేరుకున్నాను. ఈ అవార్డు నాకు మరింత బాధ్యతను పెంచింది" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో దేశం నలుమూలల నుండి వచ్చిన పలువురు నృత్య కళాకారులు, కళాభిమానులు పాల్గొన్నారు.

# తమిళనాట 'దళపతి' ప్రభంజనం: కోట వైపు అడుగులు.. సీఎంగా విజయ్ పయనం సాధ్యమేనా?



వలిగొండ మే4( నగర నిజం )తమిళనాడు రాజకీయ ముఖచిత్రం మారుతోంది. దశాబ్దాలుగా సాగుతున్న ద్రవిడ పార్టీల ఆధిపత్యానికి గండి కొట్టేందుకు 'తమిళగ వెట్రి కళగం' అధినేత విజయ్ సిద్ధమయ్యారు. కేవలం వెండితెరపైనే కాదు, అట్టడుగు వర్గాల గుండెల్లో తనకంటూ ఒక ప్రత్యేక ముద్ర వేసుకున్న విజయ్.. ఇప్పుడు శాసనసభే లక్ష్యంగా పావులు కదుపుతున్నారు.విజయ్ రాజకీయ రంగప్రవేశం - మెజార్టీ లెక్కలువిజయ్ రాజకీయాల్లోకి రావడం వెనుక ఒక పక్కా ప్రణాళిక ఉంది. ఆయన అభిమాన సంఘం 'విజయ్ మక్కల్ ఇయక్కం' ఇప్పటికే పంచాయతీ ఎన్నికల్లో స్వతంత్రులుగా పోటీ చేసి మంచి మెజార్టీలు సాధించింది.లక్ష్యం: 2026 అసెంబ్లీ ఎన్నికల్లో ఒంటరిగా మెజార్టీ సాధించడం లేదా నిర్ణయాత్మక శక్తిగా ఎదగడం.మెజార్టీ వ్యూహంసుమారు 234 నియోజకవర్గాల్లో యువత ఓట్లు మరియు మహిళా ఓటర్లే లక్ష్యంగా విజయ్ ప్రచారం సాగుతోంది. 15% నుండి 20% ఓట్ షేర్ సాధిస్తే, తమిళ రాజకీయాల్లో కింగ్ లేదా కింగ్ మేకర్ అయ్యే అవకాశం ఉంది.సీఎం కుర్చీ.. పొత్తుల సమీకరణాలువిజయ్ నేరుగా 'ముఖ్యమంత్రి' పీఠాన్ని అధిరోహించాలంటే అది అంత సులభం కాదు. అయితే ఆయన వ్యూహం ఇలా ఉండవచ్చు:ఒంటరి పోరు: ద్రవిడ పార్టీలకు ప్రత్యామ్నాయంగా తనను తాను ప్రెజెంట్ చేసుకోవడం.పొత్తులు: ప్రస్తుతం విజయ్ ఎవరితోనూ పొత్తు ప్రకటించలేదు. కానీ, భావసారూప్యత కలిగిన చిన్న పార్టీలు లేదా డీఎంకే వ్యతిరేక కూటమితో ఎన్నికల తర్వాత అవగాహనకు వచ్చే అవకాశం ఉంది. "తమిళనాడు మట్టి బిడ్డల పాలన" అనే నినాదంతో ఆయన ప్రజల్లోకి వెళ్తున్నారు.బాల్యం నుండి 'దళపతి' వరకు: ఒక స్ఫూర్తిదాయక ప్రయాణంవిజయ్ జీవితం ఒక సినిమా స్క్రిప్ట్ కంటే ఆసక్తికరంగా ఉంటుంది.నేపథ్యం: ప్రముఖ దర్శకుడు ఎస్.ఏ. చంద్రశేఖర్, గాయని శోభ దంపతులకు 1974లో విజయ్ జన్మించారు.చెల్లెలి మరణం - మలుపు: విజయ్ జీవితంలో అతిపెద్ద విషాదం ఆయన చెల్లెలు విద్యా మరణం. ఆ సంఘటన విజయ్‌ను మౌనంగా మార్చేసింది. అదే సమయంలో సమాజానికి ఏదో ఒకటి చేయాలనే తపనను ఆయనలో పెంచింది.కష్టాలు: కెరీర్ మొదట్లో విజయ్ లుక్స్ మీద విమర్శలు వచ్చాయి. కానీ, తన డ్యాన్స్, నటన మరియు క్రమశిక్షణతో ఆ విమర్శలనే ప్రశంసలుగా మార్చుకున్నారు. చిన్నప్పటి నుంచి తండ్రి క్రమశిక్షణలో పెరగడం వల్ల రాజకీయాల్లోనూ ఆయన ఎంతో సంయమనంతో వ్యవహరిస్తున్నారు.ఎందుకు విజయ్ వైపు ప్రజలు చూస్తున్నారునేను కేవలం ఓట్ల కోసం రాలేదు.. మార్పు కోసం వచ్చాను. విజయ్‌యువత మద్దతు: తమిళనాడులో 30 ఏళ్ల లోపు ఓటర్లు విజయ్‌ను తమ ఆరాధ్య దైవంగా భావిస్తారు.సేవా కార్యక్రమాలు: పేద విద్యార్థులకు భోజన సౌకర్యం, లైబ్రరీల ఏర్పాటు ద్వారా విజయ్ ఇప్పటికే క్షేత్రస్థాయిలో బలాన్ని పెంచుకున్నారు.అవినీతి రహిత పాలన: పాత రాజకీయాలకు భిన్నంగా, కొత్త తరం రాజకీయాలను పరిచయం చేస్తామన్న హామీ ప్రజలను ఆకర్షిస్తోంది.సినిమాల్లో రికార్డులు సృష్టించిన దళపతి, ఇప్పుడు రాజకీయ మైదానంలో సెంచరీ కొడతారా? సెయింట్ జార్జ్ కోటపై (తమిళనాడు అసెంబ్లీ) తన పార్టీ జెండాను ఎగరేస్తారా? కాలమే సమాధానం చెప్పాలి. కానీ ఒకటి మాత్రం నిజం.. విజయ్ రాకతో తమిళ రాజకీయాల్లో అసలైన ఆట మొదలైంది!

# బీఆర్ఎస్ నేతలపై అసత్య ప్రచారాలు ఖండన ప్రజాసేవే మా లక్ష్యం: జాలిగం రాకేష్



కుత్బుల్లాపూర్, మే 4 (నగర నిజం ప్రతినిధి):ప్రస్తుత రాజకీయ పరిణామాల్లో బీఆర్ఎస్ పార్టీపై జరుగుతున్న విమర్శలు, అసత్య ప్రచారాలను తీవ్రంగా ఖండిస్తున్నామని బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు జాలిగం రాకేష్ తెలిపారు. పార్టీ నాయకులపై వ్యక్తిగత దూషణలు చేయడం, కుటుంబాలను లక్ష్యంగా చేసుకోవడం అనేది ప్రజాస్వామ్యానికి విరుద్ధమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "మా జీవితాలు ప్రజాసేవకే అంకితం. మా కుటుంబాలు, మా గురువులు ఎప్పుడూ ప్రజల మేలుకే కట్టుబడి పనిచేశారు. అలాంటి పరిస్థితుల్లో రాజకీయ లాభాల కోసం అసత్య ఆరోపణలు చేయడం తగదు" అని స్పష్టం చేశారు. ప్రజల్లో గందరగోళం సృష్టించేందుకు కొన్ని వర్గాలు ప్రయత్నిస్తున్నాయని ఆయన ఆరోపించారు.జాలిగం రాకేష్ ఇంకా పేర్కొంటూ, "మేము ఎప్పుడూ అభివృద్ధి, సంక్షేమం దిశగా పనిచేస్తున్నాం. ప్రజల విశ్వాసమే మా బలం. తప్పుడు ప్రచారాలకు ప్రజలు లోబడరని నమ్మకం ఉంది" అని అన్నారు. భవిష్యత్తులో కూడా ప్రజాసేవను మరింత వేగవంతం చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పలువురు బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొని రాకేష్‌కు మద్దతు తెలిపారు.

# వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణలో బిజెపి ప్రభుత్వం !!

**బిజెపి పార్టీ రాష్ట్ర నాయకులు- సీనియర్ న్యాయవాది మున్నూరు రవీందర్**






తెలంగాణ హైదరాబాద్ నగర నిజం మే 4 ఐదు రాష్ట్రాలలో అసెంబ్లీ ఎన్నికలు జరగడంతో మూడు రాష్ట్రాల్లో బిజెపి అధికారంలోకి రావడం ప్రజల్లో మార్పు రావడం కాలగర్భంలో కమ్యూనిస్టులు వామపక్షాలకు దేశంలో చోటు లేదు 100 సంవత్సరాల కమ్యూనిస్టులకు దేశ ప్రజలు చుక్కలుదేశంలో చెక్కు చెదరని మోడీ చరిష్మా!!కాంగ్రెస్ అడ్రస్ గల్లంతు!!దేశంలో ఏ ఎన్నిక వచ్చిన ఫలితం బిజెపి పార్టీకి సొంతమని. ఈ విషయం దేశంలోని అన్ని రాష్ట్రాలలోని ప్రజలు భారతీయ జనతా పార్టీకి వరుసగా పట్టం కట్టి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వాన్ని బలపరుస్తున్నారని చెప్పడంలో సందేహం లేదని వనపర్తి జిల్లాకు చెందిన బిజెపి పార్టీ రాష్ట్ర నాయకుడు సీనియర్ న్యాయవాది మున్నూరు రవీందర్ అన్నారు. ఐదు రాష్ట్రాలకు జరిగిన అసెంబ్లీ ఎన్నికల ఫలితాలలో భారతీయ జనతా పార్టీ అఖండ విజయం సాధిస్తూ కమ్యూనిస్టు పార్టీ కంచుకోటలో బిజెపి కమలం కాక లేపిన సంగతి గుర్తు చేశారు. ఈ దేశంలో కమ్యూనిస్టుల విధానాలు సరిపోవని, కాలం చెల్లిపోయాని అన్నారు. పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు సిపిఎం పార్టీ చిత్తుచిత్తుగా ఓడిపోయిన సంగతి గుర్తు చేసుకోవాలని జ్యోతి బస్ 1977 నుండి 2000 సంవత్సరం వరకు ముఖ్యమంత్రిగా పని చేశారని ఆ తర్వాత బుద్ధదేవ్ భట్టాచారి 2011 వరకు పశ్చిమ బెంగాల్ ను పరిపాలమించిన కమ్యూనిస్టుల పాలన పట్ల వ్యతిరేకత ప్రజల్లో రావడంతో, 2011 సంవత్సరంలో టి యం సి పార్టీ మమతా బెనర్జీ కమ్యూనిస్టు పార్టీ దురాగత పాలనను అంతం చే సి అధికారం రావడం సంతోషకరమైన విషమైన అయిన కూడా, ఆమె పాలనలో 15 సంవత్సరాలు ఆ రాష్ట్ర ము అధోగతి పాలన కావడము దురదుష్టకరము. అందుకే ఆ రాష్ట్ర ప్రజలు భారతీయ జనతా పార్టీ స్పష్టమైన మెజారిటి ఇవ్వడము జరిగింది. ఆ రాష్ట్ర ప్రజలకు బిజెపి పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకు మున్నూరు రవీందర్ ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు.రోజురోజుకు ఈ దేశంలో హిందూ సమాజం చైతన్యం అయిందని హిందూ ధర్మం జాతీయవాదం బలపరుస్తుందని చెప్పడంలో సందేశం లేదని అన్నారు. ఈ ఎన్నికల ఫలితాలు ఎందుకు నిదర్శమని అన్నారు. తుప్పు పట్టిన ఎల్ డి ఏ పార్టీ కమ్యూనిస్టు పార్టీ కాంగ్రెస్ పార్టీలకు ఈ దేశంలో కాలం చెల్లిందని అన్నారు. లెఫ్ట్ డెమొక్రటిక్ పార్టీ, తృణమూల్ కాంగ్రెస్ పార్టీ , వామపక్ష పార్టీలు కాంగ్రెస్ పార్టీలకు భారతదేశంలో మరో 30 సంవత్సరాల అవకాశం లేదని అన్నారు. దేశం కోసం ధర్మం కోసం ఉగ్రవాదులను అన్సీ వేస్తూ ఈ దేశ ప్రజలను సురక్షితంగా కంటికి నిద్ర పోయే విధంగా 24 గంటలు కంటికి రెప్పలాగా కాపాడుతున్న భారతీయ జనతా పార్టీ ఈ దేశంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీతో పాటు కేంద్ర క్యాబినెట్ మంత్రులు రక్షణ శాఖ అధికారులు కీలకపాత్ర పోషిస్తూ ఈ దేశాన్ని కాపాడుతున్న విషయం గుర్తు చేశారు. దేశ మొత్తం కాషాయమయం అయ్యిందని చెప్పడంలో ఎలాంటి అనుమానం లేదని బిజెపి పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకుడు న్యాయవాది మున్నూరు రవీందర్ సందర్భంగా ప్రజలకు గుర్తు చేశారు. దేశంలో మొట్టమొదటిగా మోడీ పరిపాలన వల్ల ఈ దేశం శాంతి భద్రతలో సురక్షితంగా ఉన్న విషయం కూడా ప్రజలు గుర్తించినట్లు ఆయన పేర్కొన్నారు అందుకే ఈ ఎన్నికల ఫలితాల్లో బిజెపికి ప్రజలు పట్టం కట్టినట్లు పేర్కొన్నారు.నరేంద్ర మోడీ 12 సంవత్సరాల పాలనలో చెక్కుచెదరకుండా మోడీ చరిష్మా ఈ దేశంలో నేటికీ కొనసాగుతుందని, రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం ఏర్పడడం ఖాయమని అన్నారు. ఇప్పటికే తెలంగాణ రాష్ట్ర ప్రజలు భారతీయ జనతా పార్టీ వైపు ఉన్నారని గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తప్పుడు హామీలకు ప్రజలు మోసపోయిన కూడా తిరిగి రాబోయే 2029 అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణలో కూడా భారతీయ జనతా పార్టీ జెండా ఎగర వేస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

# మంభాపూర్ మాతవాడలో అసంపూర్తి డ్రైనేజ్ పనులు

**కాంట్రాక్టర్ నిర్లక్ష్యమా..? అధికారుల అలసత్వమా..?**

**గోతులమయమైన వీధులతో ప్రజలకు తీవ్ర ఇబ్బందులు**





నగర నిజం మే 04 సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మండల పరిధిలోని మంభాపూర్ గ్రామం మాతవాడలో అండర్‌గ్రౌండ్ డ్రైనేజ్ నిర్మాణ పనులు మధ్యలోనే నిలిచిపోవడంతో గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రెండు నెలలుగా పనులు అసంపూర్తిగా ఉండటంతో వీధులన్నీ గోతులమయంగా మారి ప్రజల రాకపోకలకు అంతరాయం కలుగుతోంది. స్థానికుల ఆరోపణల ప్రకారం, డ్రైనేజ్ పనుల కోసం తవ్విన గోతులను మూయకుండా కాంట్రాక్టర్ పనులను వదిలేసి వెళ్లిపోయాడని చెబుతున్నారు. గోతుల్లో మురుగు నీరు నిల్వ ఉండటంతో దుర్వాసన వ్యాపిస్తూ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో వీధి దీపాలు సరిగా లేకపోవడంతో ప్రమాదాలు పెరుగుతున్నాయని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇటీవల గోతిలో పడిపోయిన లేగదూడలకు తీవ్ర గాయాలు కావడంతో పశుపోషకులు ఆందోళన వ్యక్తం చేశారు. “మా పశువులే మా జీవనాధారం.. అవి గాయపడితే నష్టం ఎవరు భరిస్తారు?” అంటూ రైతులు ప్రశ్నిస్తున్నారు. గోతులను గుర్తించలేక పశువులు తరచూ ప్రమాదాలకు గురవుతున్నాయని తెలిపారు.మహిళలు కూడా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారనీ ఇంటి ముందే గోతులు ఉండటంతో నీళ్లు తేవడం, పిల్లలను పాఠశాలకు పంపించడం కూడా భయాందోళనల మధ్య సాగుతోందని పేర్కొన్నారు. చిన్నపిల్లలు, వృద్ధులు బయటకు రావడానికి సైతం భయపడుతున్నారని తెలిపారు.సమస్యపై పలుమార్లు సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసినా స్పందన లేదని గ్రామస్తులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. “ఇది కాంట్రాక్టర్ నిర్లక్ష్యమా..? లేక అధికారుల అలసత్వమా..?” అంటూ ప్రజలుప్రశ్నిస్తున్నారు.డ్రైనేజ్ పనులను వెంటనే పూర్తి చేయాలి.తవ్విన గోతులను తక్షణమే మూసివేయాలనీనిర్లక్ష్యం చేసిన కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలనీవీధి లైట్లు ఏర్పాటు చేయాలనీ డిమాండ్ చేశారు.అభివృద్ధి పనులు ప్రజలకు ఉపశమనం కలిగించాల్సింది పోయి ఇబ్బందులకు కారణమవుతున్నాయని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పనులు పూర్తి చేసి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని మంభాపూర్ మాతవాడ ప్రజలు కోరుతున్నారు.

# తక్షణ పరిష్కారం చూపడం పోలీస్ శాఖ ప్రధాన బాధ్యత

**అదనపు ఎస్పీ:రాజేష్ మీనా, ఐపీఎస్.,**



వనపర్తి జిల్లా నగర నిజం ఏప్రిల్ మే -04 ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా, వనపర్తి జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం నాడు వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 07 మంది ఫిర్యాదుదారులు తమ సమస్యలను నేరుగా వనపర్తి అదనపు ఎస్పీ రాజేష్ మీనా, ఐపీఎస్.,కి వివరించారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ మాట్లాడుతూ.. ప్రజల సమస్యలను నేరుగా విని, వాటికి తక్షణ పరిష్కారం చూపడం పోలీసు శాఖ ప్రధాన బాధ్యత అని తెలిపారు. ప్రజావాణి కార్యక్రమం ప్రజలకు తమ సమస్యలను నిర్భయంగా తెలియజేసే వేదికగా నిలుస్తోందన్నారు.ప్రజావాణిలో అందిన ప్రతి ఫిర్యాదును సున్నితంగా పరిశీలించి, సంబంధిత అధికారులతో చట్టబద్ధంగా మరియు వేగవంతంగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. బాధితులకు న్యాయం జరిగే విధంగా పోలీసు శాఖ ఎల్లప్పుడూ అంకితభావంతో పనిచేస్తుందని చెప్పారు.ప్రజలు పోలీసు శాఖపై విశ్వాసం ఉంచి, తమ సమస్యల పరిష్కారానికి ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రజల భద్రత, శాంతి భద్రతల పరిరక్షణే మా ప్రధాన లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. ప్రజావాణిలో మొత్తం 07 ఫిర్యాదుల్లో 03- భార్యభర్తల పిర్యాదులు03- భూతగాదాల ఫిర్యాదులు01 - పరస్పర గొడవలకు సంబంధించిన ఫిర్యాదులు వున్నాయి.

## జిల్లా కలెక్టర్‌ను కలిసిన నూతన అదనపు ఏఎస్పీ: రాజేష్ మీనా



**వనపర్తి జిల్లా నగర నిజం మే 4 జిల్లా నూతన అదనపు పోలీస్ సూపరింటెండెంట్ (అడ్మిన్)గా బాధ్యతలు స్వీకరించిన రాజేష్ మీనా, ఐపీఎస్., సోమవారం నాడు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి, ఐఏఎస్.,ని మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. వనపర్తి జిల్లాలో మీరు అదనపు ఏఎస్పీ (అడ్మిన్)గా బాధ్యతలు స్వీకరించడం సంతోషకరం. యువ ఐపీఎస్ అధికారిగా మీలో ఉన్న ఉత్సాహం, సేవా దృక్పథం జిల్లాకు ఎంతో మేలు చేస్తాయని విశ్వసిస్తున్నాను.జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణలో మీరు కీలక పాత్ర పోషించాల్సి ఉంటుంది. ముఖ్యంగా మహిళల భద్రత, బాలల సంరక్షణ, సైబర్ నేరాల నియంత్రణ వంటి అంశాలలో ప్రత్యేక దృష్టి పెట్టాలని కలెక్టర్ అన్నారు.**

# రైతులకు అన్యాయం చేస్తే చూస్తూ ఊరుకోం

## తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న



ఇబ్రహీంపట్నం, మే 4 ( నగరనిజం ) : ఫార్మా గిరిజన రైతులకు అన్యాయం చేస్తే సహించేది లేదని తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధ్యక్షులు,ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఏ మాత్రం అన్యాయం చేసిన చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. యాచారం మండలం కురుమిద్ద గ్రామ అనుబంధ గ్రామమైన మర్లకుంటతండాలో 53 రోజులుగా గిరిజన రైతులు చేస్తున్న దీక్షకు ఆయన సంపూర్ణ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గ్రీన్ ఫీల్డ్ రోడ్డును వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండాలన్నారు. 53 రోజులుగా గిరిజన రైతులు దీక్ష చేస్తున్న కనీసం ఈ ప్రభుత్వం స్పందించకపోవడం సిగ్గుచేటన్నారు. గిరిజన రైతుల సమస్యలు ఈ ప్రభుత్వానికి పట్టవా అని ప్రశ్నించారు. వెంటనే బలవంతపు భూసేకరణ ఆపాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి గిరిజన రైతుల సమస్యలను పరిష్కరించి, గ్రీన్ ఫీల్డ్ రోడ్డును రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రైతుల పక్షాన కార్యాచరణ ఉద్యమానికి పూనుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నీలం శ్రీవిద్య శ్రీరాములు, వార్డు సభ్యులు, ఫార్మాసిటీ పోరాట వ్యతిరేక కమిటీ సభ్యులు కవుల సరస్వతి, నేనావత్ శ్రీకాంత్ నాయక్, కుందారపు నారాయణ, కిషన్ నాయక్, గిరిజన రైతులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# “పూలే విగ్రహం” వద్ద విరిగిన ఐరన్ మెట్లు వెంటనే మరమ్మతులు చేయాలని డిమాండ్



లాలాపేట, 4 మే (నగర నిజం) : లాలాపేట కార్తీక్ గార్డెన్ సమీపంలోని మహాత్మా జ్యోతీరావు పూలే విగ్రహం చుట్టూ ఏర్పాటు చేసిన రేలింగ్, ఐరన్ మెట్లు గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో తీవ్రంగా దెబ్బతిన్నాయి. ఈ ఘటనతో మెట్లు పూర్తిగా విరిగిపోవడంతో స్థానికంగా ఆందోళన వ్యక్తమవుతోంది.విషయం తెలిసిన వెంటనే స్వేరోస్ ఇంటర్నేషనల్ హైదరాబాద్ కార్యదర్శి కుమార్ షాను, తార్నాక డివిజన్ యువ కాంగ్రెస్ అధ్యక్షుడు అనురుధ్ సోమవారం సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సామాజిక మార్పు కోసం కృషి చేసిన మహనీయుల విగ్రహాలకు సరైన రక్షణ లేకపోవడం బాధాకరమన్నారు.ప్రస్తుతం మెట్లు మాత్రమే విరిగిపోయాయని, ఇదే విధంగా విగ్రహం దెబ్బతింటే బాధ్యత ఎవరు వహిస్తారో ప్రశ్నించారు. మెట్లు విరగడంతో పూలే విగ్రహానికి పూలమాలలు వేసే అవకాశం కూడా లేకుండా పోయిందని తెలిపారు.అధికారులు వెంటనే స్పందించి సీసీ కెమెరాల ఆధారంగా రేలింగ్‌ను ధ్వంసం చేసిన వారిని గుర్తించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే రేలింగ్, ఐరన్ మెట్లను తక్షణమే మరమ్మతు చేసి, మహనీయుల విగ్రహాల వద్ద భద్రతా చర్యలు బలోపేతం చేయాలని కోరారు.

# ఆర్య నగర్ కమ్యూనిటీ హాల్లో ప్రత్యేక ఓటర్ జాబితా సవరణ హెల్ప్ డెస్క్ కార్యక్రమం



సికింద్రాబాద్, 4 మే (నగర నిజం) : సికింద్రాబాద్ నియోజకవర్గంలోని లాలాపేట్ డివిజన్ పరిధిలోని ఆర్య నగర్ కమ్యూనిటీ హాల్లో ప్రత్యేక ఓటర్ జాబితా సవరణ హెల్ప్ డెస్క్ కార్యక్రమాన్ని బిఎల్ఓ అధికారులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అన్ని పార్టీల రాజకీయ ప్రజాప్రతినిధులు హాజరయ్యారు.కార్యక్రమంలో ఓటర్ జాబితాలో పేర్ల చేర్పు, తొలగింపు, సవరణలకు సంబంధించిన వివరాలను ప్రజలకు తెలియజేశారు. కొత్త ఓటర్ల నమోదు ప్రక్రియపై అవగాహన కల్పించారు. ప్రజలు తమ వివరాలను సరిచేసుకోవాలని అధికారులు సూచించారు.ఈ కార్యక్రమంలో గాయత్రి, అనసూయ, గీత దయాకర్, పద్మ, వేణు గోపాల్, నాగరాజు, అమర్ బన్సోడే, రాజు గబ్బర్ సింగ్, గోనె శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# పోక్సో కేసులో నిందితుడికి 5 సంవత్సరాల జైలు శిక్ష



హయత్ నగర్, 05 మే (నగర నిజం) : హయత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన పోక్సో కేసులో నిందితుడికి కోర్టు ఐదు సంవత్సరాల కారాగార శిక్ష విధించింది. రంగారెడ్డి జిల్లా ఎల్.బి.నగర్‌లోని వేగవంతమైన ప్రత్యేక కోర్టు ఈ తీర్పును వెల్లడించింది.క్రైమ్ నంబర్ 65/2022 కింద భారతీయ శిక్షాస్మృతి 354 సెక్షన్, పోక్సో చట్టంలోని 11, 12 సెక్షన్ల కింద నమోదైన ఈ కేసులో గుల్దన్ సహాని అనే నిందితుడిని కోర్టు దోషిగా తేల్చింది. అతడికి ఐదు సంవత్సరాల జైలు శిక్షతో పాటు రూ.5,000 జరిమానా విధించింది. బాధితురాలికి రూ.1,50,000 పరిహారం కూడా మంజూరు చేసింది.ఈ కేసు విచారణలో దర్యాప్తు అధికారి శ్రీనివాస్ రావు కీలక పాత్ర పోషించారు. అభియోగ పక్షం తరపున ప్రత్యేక ప్రజా అభియోగాధికారి బిక్షపతి గౌడ్ వాదనలు వినిపించారు. కోర్టు ప్రక్రియలో రాజ్ మోహన్, చంద్రర్, వినోద్, శోభ, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

Edited & printed and owner,publisher Yela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed Y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor Yela purushotham.(H.O) : plot no:31,H-No 1-13,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.(PRGI) .PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

నగరనిజం



# రైతు సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం పెద్దపీట పథకాలను సద్వినియోగం చేసుకోవాలి






అబ్దుల్లాపూర్ మెట్, 4 మే (నగర నిజం) : రైతు సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రైతుల కోసం అనేక పథకాలను అమలు చేస్తున్నారని గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి తెలిపారు. రైతులు ప్రభుత్వం అందిస్తున్న ప్రతి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ప్రజా పాలన – ప్రగతి ప్రణాళికలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పథకాలపై రైతులకు అవగాహన కల్పించేందుకు సోమవారం నుంచి శనివారం వరకు రైతు వారం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా అబ్దుల్లాపూర్ మెట్ రైతు వేదికలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర ఇవ్వడమే లక్ష్యంగా ప్రభుత్వం కొనుగోళ్లు చేపడుతోందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 8 వేల ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతులకు అండగా నిలుస్తోందని చెప్పారు. రైతు సంక్షేమం కోసం ప్రభుత్వం అన్ని విధాలుగా కృషి చేస్తోందని వివరించారు.సేంద్రియ వ్యవసాయం ద్వారా రైతులకు మంచి ఆదాయం లభిస్తుందని పేర్కొంటూ, అలాంటి పద్ధతులను అవలంబించాలని సూచించారు. కల్తీ విత్తనాలపై కఠిన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. మార్కెట్ ధరకు ధాన్యం కొనుగోలు జరుగుతోందని, అన్ని రకాల పంటలకు మద్దతు ధర కల్పిస్తున్నామని చెప్పారు. ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీ విత్తనాలు, వ్యవసాయ యాంత్రీకరణ పరికరాలను వినియోగించుకోవాలని కోరారు.అనంతరం రైతు ప్రతిజ్ఞ నిర్వహించి, భూసార పరీక్షలు చేసిన రైతులకు గుర్తింపు పత్రాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ భాస్కర చారి, సర్పంచులు మండుగుల విజయ శ్రీశైలం గౌడ్, కోట ప్రభాకర్ రెడ్డి, వ్యవసాయ శాఖ అధికారులు పద్మజ, అరుణ, పల్లవి, రఘు తో పాటు వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# జైపురి కాలనీలో రోడ్డు సమస్యలు.. ఆర్చి ఏర్పాటు చేయాలని డిమాండ్



నాగోల్ ,జైపురి కాలనీ,4 మే (నగర నిజం) : నాగోల్ జైపురి కాలనీలో రోడ్ల పరిస్థితిపై స్థానికులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. యువసేన యూత్ ప్రెసిడెంట్ కడియం గోపి, గౌరవ అధ్యక్షులు జి. లక్ష్మణ్ గౌడ్ మాట్లాడుతూ.. కాలనీలో తరచూ మరమ్మతులు చేపడుతున్నప్పటికీ అవి నామమాత్రంగా మాత్రమే జరుగుతున్నాయని విమర్శించారు.అధికారులు సరైన శాశ్వత పరిష్కారం చూపకుండా తాత్కాలికంగా పనులు చేసి చేతులు దులుపుకుంటున్నారని వారు ఆరోపించారు. ముఖ్యంగా భారీ బరువుతో టైల్స్ వాహనాలు కాలనీ రోడ్లపై తరచూ రాకపోకలు సాగించడం వల్ల రోడ్లు త్వరగా దెబ్బతింటున్నాయని తెలిపారు.ఈ సమస్యను దృష్టిలో ఉంచుకుని కాలనీలో ఒక ఆర్చి ఏర్పాటు చేసి 50 టన్నుల లోడ్‌తో వచ్చే వాహనాల రాకను నియంత్రించాలని వారు డిమాండ్ చేశారు. ఈ విషయంలో జిహెచ్ఎంసి అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు.

# పేదింటి ఆడబిడ్డల పెండ్లిలకు అండగా నిలుస్తున్న కోన రాజశేఖర్

**అనేక సంవత్సరాలుగా జీకేఆర్ ఫౌండేషన్ పేరుతో సామాజిక సేవలు**

**ఎమ్మెల్యే జిఎంఆర్ ఆదేశాల మేరకు అడవిఅజిలాపూర్ లో పుస్తె మెట్టెలు అందజేత**



మే 4,(నగరనిజం ప్రతినిధి)మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర మండలం అడవి అజిలాపూరం గ్రామానికి చెందిన ధనం ఆంజనేయులు యాదవ్ సతీమణి ధనం అంజిలమ్మ కనిష్ట పుత్రిక రాధా వివాహం మల్లేష్ యాదవ్ తో సంప్రదాయబద్ధంగా, జరిగింది.కుటుంబ ఆర్థిక పరిస్థితులు పరిమితంగా ఉండటంతో,పెళ్లి ఏర్పాట్లలో సహాయం అవసరమని భావించిన వధువు కుటుంబ సభ్యులు కోన రాజశేఖర్ ను సంప్రదించారు.వారి విజ్ఞప్తిని సానుకూలంగా స్వీకరించిన కోన రాజశేఖర్ ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి ఆదేశాల మేరకు వెంటనే స్పందించి అంజిలమ్మ అంజనేయులు పుత్రిక రాధకి పుస్తె మెట్టెలు అందజేసి కుటుంబానికి మానసికంగా,ఆర్థికంగా తోడ్పాటును అందించారు.ఇప్పటికే అనేక పేద కుటుంబాల ఆడబిడ్డల పెళ్లిళ్లలో తనవంతు సహాయంగా పుస్తె మెట్టెలు అందజేస్తూ,వారి జీవితాల్లో చిరునవ్వులు పూయిస్తున్న కోన రాజశేఖర్ సేవలను స్థానిక ప్రజలు అభినందిస్తున్నారు.నిజమైన మానవతా విలువ అనఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అనంతమ్మ రాజు గౌడ్,గ్రామ అధ్యక్షులు చిన్నయ్య,విష్ణుచారి,అల్లి రాజయ్య,గోవు ఆంజనేయులు,బాలే సాబ్,పందు,నక్క ఆంజనేయులు,సాయిలు,జానంపేట తిరుమలయ్య,జానంపేట రాములు,ఈద శ్రీనివాసులు,రాజేష్ హరిజన శీను,చిన్న నరసింహులు,గ్రామ పెద్దలు,యువకులు తదితరులు పాల్గొన్నారు.

